ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888


Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -288 పేజీలు - 04 వెల - 06/- సోమవారం 20 జనవరి 2025

## మోదీ, చంద్రబాబు నాయకత్వంలో
# మూడింతల ప్రగతి

**కేంద్ర మంత్రి అమిత్ షా**
**ఏపీలో అమిత్ షా పర్యటన**
**ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు**
**ఎన్ఐడీఎం ప్రాంగణానికి ప్రారంభోత్సవం**
**ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారని వెల్లడి**

**జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర మంత్రి అమిత్ షా ఏపీలో పర్యటిస్తున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. తెలుగులో పసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు.
ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని





అన్నారు. ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దని... ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల నాయకత్వంలో ఏపీలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తామని భరోసా ఇచ్చారు. గడచిన ఆర్నెల్లలోనే ఏపీకి రూ.3 లక్షల కోట్ల విలువైన సహకారం అందించామని చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల ప్యాకేజి ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళతామని చెప్పారు. గత ప్రభుత్వం అమరావతి రాజధానిని బుట్టదాఖలు చేసిందని, తాము అమరావతికి చేయూతనందిస్తామని తెలిపారు. హడ్కో ద్వారా అమరావతి నిర్మాణానికి రూ.27 వేల కోట్ల సాయం అందిస్తున్నామని అమిత్ షా వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని అన్నారు. 2028 లోపు ఏపీ మొత్తం పోలవరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు పారిస్తామని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయని స్పష్టం చేశారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వే జోన్ ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా వెల్లడించారు.

## గత ప్రభుత్వ విపత్తు నుండి
# ప్రజల్ని కాపాడాం

**ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు: పవన్ కల్యాణ్**
**ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న పవన్**
**ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని వెల్లడి**
**మూగ జీవాల ప్రాణాలు కూడా కాపాడారని ప్రశంసలు**


**జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్)**
కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని, ముఖ్యంగా, విజయవాడ వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు మర్చిపోలేమని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 18 వేలకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించిందని, మూగ జీవుల ప్రాణాలను కూడా రక్షించిందని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాజెక్టులకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని



పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు.

## కేంద్రం నుంచి మరింత
# సహకారం కోరుతున్నాం

**అమిత్ షా పనితీరు చూస్తే కొన్నిసార్లు అసూయ కలుగుతుంది: సీఎం చంద్రబాబు**
**కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు**
**హాజరైన అమిత్ షా, చంద్రబాబు తదితరులు**
**అమిత్ షా అన్ని అంశాల్లో వినూత్నంగా ఆలోచిస్తారన్న చంద్రబాబు**



**జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్)**
కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. హోం మంత్రి అమిత్ షా సారథ్యంలో దేశంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని అన్నారు. అన్ని అంశాల్లోనూ అమిత్ షా వినూత్నంగా ఆలోచిస్తారని, ఏపీ పునర్ నిర్మాణం విషయంలోనూ కొత్తగా ఆలోచించాలని అమిత్ షా సూచించారని వెల్లడించారు. "భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు" అని వివరించారు.

మిగతాది 2లో...

## ఢిల్లీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్ గా సీఎం రేవంత్..
### నియమించిన కాంగ్రెస్ హై కమాండ్

**జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ కీలక బాధ్యతను అప్పగించింది. రానున్న ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌ని స్టార్ క్యాంపెయినర్గా నియమించింది. రేవంత్ రెడ్డితో పాటు 40 మందిని కాంగ్రెస్ క్యాంపెయినర్లుగా నియమించింది.ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు ప్రచారకర్తల జాబితాలో ఉన్నారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్టార్ క్యాంపెయినర్లుగా ఢిల్లీ ఎన్నిక ప్రచారంలో పాల్గొననున్నారు.



## ప్రపంచ పెట్టుబడుల మ్యాప్‌లో
# ఏపీని చేర్చడానికి సిద్ధం

**దావోస్ పర్యటనపై సీఎం చంద్రబాబు ట్వీట్**
**దావోస్ బయలుదేరిన సీఎం చంద్రబాబు... ఆల్ ది బెస్ట్ చెప్పిన సీఎస్, అధికారులు**
**గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి పయనమైన సీఎం చంద్రబాబు బృందం**



**జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ సీఎం చంద్రబాబు మూడు రోజుల పర్యటన నిమిత్తం దావోస్ బయల్దేరారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం రేపు ప్రారంభం కానుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు, ఆయన బృందం పాల్గొననున్నారు.ఈ క్రమంలో ఈరోజు సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం%ఔ% రాత్రి 1.30 గంటలకు జ్యూరిచ్ వెళ్లనుంది.కాగా, రేపు ప్రారంభం కానున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు

## మహాకుంభ్‌మేళాలో
# పేలిన సిలిండర్
### 18 గుడారాలు ఆహుతి



**మహాకుంభ్ నగర్(యూపీ):**
మహాకుంభ్ మేళాలో ఆదివారం సిలిండర్ పెద్ద అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ 19లో 18 గుడారాలు దగ్ధం అయ్యాయి. అయితే ఈ దుర్ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. 18 గుడారాలకు మంటలు పాకడంతో వెంటనే 15 అగ్నిమాపక శకటాలను తరలించామని, మంటలను ఆర్పేశామని కుంభ్‌మేళా ప్రధాన అగ్నిమాపక అధికారి ప్రమోద్ శర్మ తెలిపారు. దీనికి ముందు అఖాడా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ భాస్కర్ మిశ్రా మాట్లాడుతూ మహాకుంభ్ మేళా సెక్టార్ 19లో రెండు ఎల్‌పిజి సిలిండర్‌లు పేలాయి, దాంతో క్యాంపుల్లో పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు.అయితే మంటలని అధికారులు సకాలంలోనే అదుపులోకి తెచ్చారు. కాగా మహాకుంభ్ అధికారిక 'ఎక్స్' పోస్ట్‌లో 'ఇది చాలా విషాధకరం! మహాకుంభ్ మేళాలో జరిగిన అగ్నిప్రమాదం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. అధికారులు వెంటనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.

# నేడు నగరపాలకలో ప్రజా అర్జీల స్వీకరణ



**కర్నూలు ప్రతినిధి జనవరి 19-(రిపబ్లిక్ న్యూస్):** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.ద

# అరసం ప్రచురణ కోసం కవితలు,కథలకు ఆహ్వానం



**కర్నూలు. ప్రతినిధి జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్):** అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కర్నూలు జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు కలం ప్రహ్లాద్ అధ్యక్షతన స్థానిక విశాలాంధ్ర కార్యాలయము నందు జరిగినది. గ్రంథాలయాల పేరుతో ప్రభుత్వం వసూలు చేస్తున్న ఎనిమిది శాతం సెస్సును గ్రంథాలయాల అభివృద్ధికి మాత్రమే వెచ్చించాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

**తీర్మానాలు :**

1)అభ్యుదయ భావాలు కలిగిన కవి , రచయితలు అరసం లో సభ్యులుగా చేరవచ్చు 2)కర్నూలు జిల్లా స్థాయి కవితా సంకలనాన్ని అరసం ప్రచురిస్తుందని 3) జిల్లాలో నూతన రచయితల నుండి సామాజిక కథలను సేకరించి కథా సంకలనం ప్రచురించుటకు సమావేశం ఆమోదాన్ని తెలిపిందని అరసం అధ్యక్ష కార్యదర్శులు కలం ప్రహ్లాద్, కొత్తపల్లి సత్యనారాయణ లు తెలిపారు. కథలను కవితలను పంపదలచినవారు వివరాలకు కలం ప్రహ్లాద్ 9985355456 అనే నెంబరుకు సంప్రదించగలరు. గౌరవ సలహాదారులు డాక్టర్ ఎం ఎం హరి కిషన్ మాట్లాడుతూ..అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర శాఖ గ్రంథాలయాల పునర్వికాసం కోసం మరో పోరాటానికి సిద్ధం కావడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అరసం ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు పుల్లా రామాంజనేయులు, కేసి మల్లికార్జున, సోమ భూపాల్, వెంకట రాముడు, వెంకటేష్, రాజా రమేష్, నగర ప్రధాన కార్యదర్శి ప్రమోద్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పూజలు.



**పాణ్యం జనవరి,19,,రిపబ్లిక్ న్యూస్:**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల ఆర్డీవో రెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వనాథ్, కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి, అధికార సిబ్బంది, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శేష వస్త్రములతో ఘనంగా సన్మానించి ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జయరాముడు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వెనకబడిన ప్రాంతాలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా గళమెత్తాలి

## - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్






**కర్నూలు ప్రతినిధి జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనకబడిన ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నాయని, ఆ అన్యాయానికి వ్యతిరేకంగా గళమెత్తేలా ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ పేర్కొన్నారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ, తెలకపల్లి నరసింహయ్య ఆరో వర్ధంతి సందర్భంగా కర్నూలు లలిత కళా సమితిలో ఆదివారం సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశారు అధ్యక్షతన 'రాష్ట్ర సమగ్రాభివృద్ధి-ప్రత్యామ్నాయ విధానాలు'పై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ముందుగా తెలకపల్లి నరసింహయ్య విగ్రహానికి వక్తలు, అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ మాట్లాడారు. ప్రజాశ్రేయస్సే లక్షంగా పార్టీ కోసమే నరసింహయ్య పని చేశారని తెలిపారు. తెలంగాణతో పాటు రాయలసీమ కూడా వెనకబడిందని శ్రీకృష్ణ కమిటీ చెప్పిందని, వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఇంకిత జ్ఞానం పాలకులకు లేదా అని ప్రశ్నించారు. అమరావతికి వేల కోట్లు పెడతామంటున్నారని, అక్కడ కనీస వసతులు కల్పించి మిగిలిన అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలని అన్నారు. గోదావరి నీళ్లు బనకచర్లకు తీసుకురావాలంటే 300 అడుగుల పైకి నీళ్లు తీసుకురావాలని, చంద్రబాబు మతి తప్పుతున్నారని అన్నారు. విజన్ 2047 తీసుకురావడం పగటి కలలు కనడమేనన్నారు. పోలవరం ద్వారా ప్రతి ఎకరాకూ నీళ్లివ్వవచ్చని సుందరయ్య అప్పుడే చెప్పారన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే రాజకీయపార్టీల సమావేశం పెట్టి అభివృద్ధిపై చర్చించాలన్నారు. రాష్ట్ర విభజన తరువాత తొలి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో కర్నూలు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేదని, రాయలసీమ వాసి అయిన జగన్ సిఎం అయినా సీమ అవసరాలు ఎలా తీర్చాలని ఒక్క క్షణం కూడా ఆలోచించలేదని తెలిపారు. ఉన్న ప్రాజెక్టులకు పంట కాలువలు నిర్మిస్తేనే ఉపయోగం ఉంటుందన్నారు. కర్నూలు జిల్లాలో పనులు కల్పించి వలసలు నివారించే అజెండా ప్రభుత్వానికి లేదన్నారు. వెనకబడిన ప్రాంతాల ప్రజలకు ఉపాధి, తిండి, చదువు, రవాణా లేవని, ఆ సమస్యలపై ప్రజల్లోకి వెళ్ల ప్రభుత్వాలను నిలదీయాలని కోరారు. విశాఖ ఉక్కుకు ఇచ్చిన ప్యాకేజీ అప్పులు తీర్చడానికి కూడా సరిపోవని, విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయిస్తే నష్టాలు ఉండవని, అవి మోడీ ఇవ్వడని, చంద్రబాబు మాట్లాడడని ఎద్దేవా చేశారు. విభజన చట్టం ప్రకారం వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ మోడీ ఇవ్వకపోతే జగన్, చంద్రబాబు ఎందుకు అడగరని ప్రశ్నించారు. రాయలసీమ డిక్లరేషన్ అన్న బిజెపి నాయకులు దాన్ని ఎందుకు అమలు చేయరని, ఎందుకు నిధులు ఖర్చు పెట్టరని అన్నారు. ప్రజల హక్కుల కోసం ప్రజా పోరాటాలు నిర్మించి కలిసొచ్చే అందరినీ కలుపుకుని ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.

సంపన్నుల అభివృద్ధి తప్ప సమగ్రాభివృద్ధి కాద- ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి

ప్రజల సొమ్మును వ్యాపారవేత్తలకు ధారాదత్తం చేసేది సంపన్నుల అభివృద్ధి తప్ప సమగ్రాభివృద్ధి కాదని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలను అభివృద్ధి చేసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎపి అభివృద్ధి లోకేష్, పవన్ అభివృద్ధిగా మారుతోందన్నారు. కట్టుకథలతో కూడిన అభివృద్ధి తప్ప నిజమైన అభివృద్ధి జరగడం లేదన్నారు. సమగ్రాభివృద్ధి దృష్టి ఉన్న వాళ్లు అమరావతి, పోలవరం మాత్రమే అభివృద్ధి చేస్తామని చెప్తారా అని ప్రశ్నించారు. అందరూ ఒప్పుకున్న హైకోర్టును కర్నూలులో ఎందుకు పెట్టలేదన్నారు. కార్పొరేట్ అభివృద్ధి తప్ప కామన్ మ్యాన్ అభివృద్ధి లేదని ఎద్దేవా చేశారు. అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు ప్రాంతాల వారీగా ప్రకటించిన ప్రణాళిక ఊసే లేదన్నారు. రోడ్ల అభివృద్ధి పేరుతో టోల్ బాదుడు వేస్తే ఎవరు అభివృద్ధి చెందుతారన్నారు. రోడ్లు, ఆస్పత్రులు, డ్యాములు ప్రయివేటు పరం అయిపోతున్నాయన్నారు. చిరుద్యోగులను, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఇంటికి పంపి అభివృద్ధి ఏం చేస్తారని ప్రశ్నించారు. గతంలో విజన్ 2020ను వ్యతిరేకించిన స్ఫూర్తితో విజన్ 2047ను కూడా వ్యతిరేకించాలన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి దిశగా మేధావుల సలహాలతో సమగ్రాభివృద్ధి కోసం ముందుకెళ్లాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో ఎస్ఎఫ్ఐలో పనిచేస్తున్నప్పుడు నరసింహయ్య, గఫూర్, షడ్రక్ విప్లవాల గురించి తెలియజేశారన్నారు. పైపై కార్యక్రమంగా, ప్రజలకు వ్యతిరేకమైన విధంగా విజన్ 2047 ఉందని తెలిపారు. వెనకబడిన ప్రాంతాల గురించి, నీటి ప్రాజెక్టుల గురించి, ప్రభుత్వమ ఆస్పత్రుల గురించి కనీస ప్రస్తావన లేదన్నారు. ఉద్యోగాలు రాని అభివృద్ధిని తీసుకొస్తున్నారన్నారు. వాస్తవ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు పనిచేయడం లేదన్నారు. రాయలసీమ ప్రకృతి వనరులను కార్పొరేట్ చేతుల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. కడపలో ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని కొనసాగించే అవకాశం ఉన్నా దాన్ని తరలించే ప్రయత్నం సాగుతోందన్నారు. వెనకబడిన ప్రాంతాల ప్యాకేజీ ఇవ్వము అనేలా కేంద్రం వ్యవహరిస్తుంటే రాష్ట్రంలోని ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోకుండా కేంద్రానికి ఊడిగం చేస్తున్నారన్నారు. అందరినీ కలుపుకుని అభివృద్ధి కోసం ఉద్యమించాలని కోరారు. సదస్సులో సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, తెలకపల్లి నరసింహయ్య కుమారుడు తెలకపల్లి హరి, పాల్గొని మాట్లాడారు. సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి నిర్మల, పిఎస్ రాధాకృష్ణ, జి రామకృష్ణ, ఎండి ఆనంద్ బాబు, నారాయణ పాల్గొన్నారు.

# కేంద్రం నుంచి మరింత సహకారం కోరుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఇక, గత ఎన్నికల్లో 93 శాతం స్ట్రయిక్ రేట్ తో ఏపీలో ఘనవిజయం సాధించామని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఏపీ అప్పు రూ.10 లక్షల కోట్లు ఉందన్నారు. ఎన్నికల సమయానికే ఏపీ వెంటిలేటర్ పై ఉందని అన్నారు. కేంద్రం ఆక్సిజన్ అందించడంతో ఏపీ వెంటిలేటర్ స్థితి నుంచి బయటపడిందని, అందుకు కేంద్రం పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. అయితే, ఏపీ వెంటిలేటర్ స్థితి నుంచి బయటపడినా, ఇంకా పేషెంట్ గానే ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అమరావతి నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు ఇచ్చిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కేంద్రం మార్గదర్శకత్వంలో పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతుతో 2027 ఏప్రిల్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.




ఇక, తీవ్ర ఒడిదుడుకుల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీతో ఆర్థికసాయం చేసి ప్రాణం పోశారని చంద్రబాబు కొనియాడారు. ఇటీవల విశాఖ రైల్వే జోన్ కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేంద్రం మద్దతు ఇంకా కావాలని ఆకాంక్షించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రధాని మోదీ కలను సాకారం చేసేందుకు అందరం కృషి చేస్తున్నామని, ఏపీలోనూ విజన్-2047 లక్ష్యంగా ముందుకెళుతున్నామని తెలిపారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని అన్నారు.

# విరాట్ విశ్వకర్మ యువజన సంఘం వార్షికోత్సవ ఉత్సవ వేడుకలు



**కర్నూలు ప్రతినిధి జనవరి 19(రిపబ్లిక్ న్యూస్):** ఓం శ్రీ విరాట్ విశ్వకర్మ యువజన సంఘం స్థాపించి సభ్యుల సహకారంతో సంవత్సరం కాలం పాటు పూర్తయిన శుభ సందర్భంలో ఒకటవ వార్షికోత్సవ ఉత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి ఇందుకు ముఖ్య అతిథులు అయినటువంటి టిడిపి నంద్యాల పార్లమెంట్ మహిళ మండలి సభ్యురాలైన పార్వతమ్మ గారు ఈ ఉత్సవ వేడుకలకు వచ్చి జయప్రదం చేశారు వేదిక శ్రీ అశ్వద్ధా నారాయణ సాయిబాబా మందిరం ప్రాంగణంలో వారితోపాటు సంఘం పెద్దలు సభ్యులు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుల్లయ్య చారి, శేఖర్ ఆచారి, బ్రహ్మయ్య ఆచారి, ఎల్లా కృష్ణ ఆచారి, నరేంద్ర ఆచారి, వీరభద్ర ఆచారి, శివ మోహన ఆచారి, గోపాల ఆచారి. మరియు అతిథులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంఘమిత్ర 31 వ వార్షికోత్సవం

నంద్యాల జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్) : నుద్యాల జిల్లా, సంఘమిత్ర సేవాసమితి 31 వ వార్షికోత్సవం స్థానిక ప్రథమ నంది దేవస్థాన మందలి వైయస్ఆర్ కళ్యాణ్ మండపం నందు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది.సాయంత్రం 5-30 నిమిషాలకు వేలుకూరి సురేష్ కుమార్, భూమా బ్రహ్మానంద రెడ్డి, గంగా దాసరి నరసింహారెడ్డి మొదలగు వారు జ్యోతి ప్రజ్వలన, భారత్ మాతకు మాలార్పణ, ధ్వజారోహణ కావించడంతో కార్యక్రమం మొదలైనది. తదుపరిఛాయాచిత్ర ప్రదర్శనను బాదామి మల్లికార్జున గుప్తా జ్యోతి ప్రజ్వలన చేయగా ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా ప్రారంబించారు. ఛాయాచిత్రాలు మన జీవితంలోని మధురాను భూతలను లో మనకు గుర్తు చేస్తాయని, మన సంస్కృతి సాంప్రదాయాల పదిమందికి పంచ గలుగుతామని వివరించారు.సంఘమిత్ర అధ్యక్షులు కర్నాటి నాగ సుబ్బారెడ్డి అధ్యక్షుని గా సాగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు తమదైన శైలిలో సందేశాత్మకమైన నాటికలు ముఖ్యంగా సెల్ ఫోన్ వాడటం వల్ల ఉపయోగాలు అతిగా ఉపయోగించడం వల్ల జరిగే అనర్థాలను చక్కగా వివరించారు. మన తోటి యావత్ మానవాళికి ఆహారం అందిస్తున్న మన నేస్తం అయినా రైతన్నల కష్టాలు సుఖాలను వివరిస్తూ రైతన్నలకు మన సహాయ సహకారాలు అందించ వలసినదిగా నృత్యరూపకం ద్వారా వివరించారు.




అలాగే ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ అనే భూతాన్ని పారద్రోలి నంద్యాలను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చి దిద్దడానికి ఎలా పాటుపడాలో వివరిస్తూ "ప్లాస్టికాసురుడు" అనే నృత్య రూపకం ద్వారా చక్కగా వివరించారు. అలాగే మనం ఈరోజు సురక్షితంగా, ఆనందంగా ఉండడానికి కారణమైన మన నేస్తాలైన ఆర్మీ జవాన్ల త్యాగా రూపాన్ని తెలియడం, ఆరోగ్యానికి సంబంధించిన యోగ మన భారతీయ కళలలో భాగం అయిన యోగ చాప్ పిరమిడ్లు చెక్కభజన మొదలగు కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగినది.

సదరు కార్యక్రమంలో ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర నిరాశ్రిత బాలుర ఆవాసాంలో తాను ఒక కుటుంబ సభ్యుడుగా ఉండడానికి గర్విస్తున్నానని, నంద్యాల ప్రాంత ప్రజలకు సేవ అందించడం లో ముందుంటానని తెలియజేశారు. అలాగే ఏలుకూరి శ్రీనివాస్, ఏలుకూరి సురేష్ కుమార్, గంగ దాసరి నరసింహారెడ్డి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ప్రతి ఒక్కరూ తమ తోటి వారికి కొంతైనా సహాయ సహకారాలు అందిస్తూ వారి యొక్క బాగోగులను వారి యొక్క సమస్యలను అర్థం చేసుకొని భారతావనిని ముందుకు నడపాలని కోరారు.

సంఘమిత్ర కార్యదర్శి చిలుకూరు శ్రీనివాస్ కార్యదర్శి నివేదికలో 40 చెంచుగూడలలో నిరంతర వైద్య సేవలు, ఐయమ్ ఏ మహిళా వైద్యుల సహకారంతో మాసిక ప్రసూతి వైద్య సేవలు అలాగే గ్రామీణ యువత లో కంప్యూటర్ యందు శిక్షణ అందించటానికి కొత్తపల్లి కేంద్రం గా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. అలాగే నిరుద్యోగ యువతలకు ఆర్ఆర్బి, బ్యాంక్ మరియు కాంపిటీటివ్ ఎగ్జాంలో సంబంధించిన శిక్షణ, మెటీరియల్ను అందించడం వారికి సహాయ సహకారాలు అందించడం విద్యార్థులకు విద్యా వైద్యం ఆరోగ్యం వసతి కల్పించడమే కాక వారికి వెన్నంటి ఉండడం వారి సర్వాంగీన ఉన్నతికి సంఘమిత్ర కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాల నిర్వహనకు సుమారు 1500 మంది దాతల సహాయ సహకారాలు ఆశీస్సులు అభినందనలే కారణమని చిలుకూరి శ్రీనివాస్ తనదైన శైలిలో వివరించడం జరిగినది. కార్యక్రమంలో సుమారు 1000 మంది దాతలు అభ్యాసికల చిన్నారులు తల్లిదండ్రులు అతిథులు సంఘమిత్ర కమిటీ సభ్యులు నంద్యాల ఆర్ఎస్ఎస్ ప్రాంత సేవ స్వయం సేవకులు , ప్రాంత సహ సేవా ప్రముఖ్ కామునూరు మనోహర్ పాల్గొనడం జరిగినది. ముఖ్య వక్త బాలి శెట్టి సుబ్బలక్ష్మయ్య సంఘమిత్ర సేవా సమితిఅనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నదని అలాగే భారతదేశ అభ్యున్నతికి ప్రతి విషయంలో సాంప్రదాయం లలో విలువలను పెంచుతు సైనికుల లాగా ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని భారతదేశాన్ని ప్రపంచ దేశంలో ముందు ఉంచాలని వివరించడం జరిగింది.వందన సమర్పణ శాంతి పాఠం తో కార్యక్రమం సంపన్నమైంది.

## జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి
# సైన్స్ ప్రయోగ పోటీలు

**కర్నూలు ప్రతినిధి జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్)** జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ ప్రయోగ పోటీల పోస్టర్ను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు గేయానంద్ ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి , యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గేయానంద్ గారు మాట్లాడుతూ ప్రయోగ పోటీల ద్వారా పిల్లల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడం ,సృజనాత్మకతను



పెంచడమే ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ప్రయోగాలు మూడు అంశాల్లో నిర్వహిస్తున్నట్టు సైన్స్ అండ్ టెక్నాలజీ ,పర్యావరణం సుస్థిరాభివృద్ధి, మూఢనమ్మకాలు – శాస్త్రీయ దృక్పథం, ప్రతి అంశంలో జిల్లా స్థాయిలో మొదటి , రెండవ బహుమతులు ఇవ్వబడుతాయని తెలియజేశారు ఈ పోటీలో 8, 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చునని ప్రతి టీంలో ముగ్గురు విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలియజేశారు. ఐదు నిమిషాల నిడివి గల ప్రయోగ వీడియోలను ఫిబ్రవరి 15వ తేదీలోగా రాష్ట్ర కేంద్రానికి పంపవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధీర్ ,ఖాజా హుస్సేన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్ ,నవీన్ , అబ్దుల్లా, తిమ్మన్న, రాములు, జయరాజు గారు తదితర జన విజ్ఞాన వేదిక నాయకులందరూ పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడలో రాణించాలి
## - సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు గోవిందు


**కర్నూలు ప్రతినిధి జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్) స్పోర్ట్స్:** ఈరోజు స్థానిక కర్నూల్ డి ఎస్ ఏ అవుట్ డోర్ స్టేడియం నందు కర్నూల్ ఉమ్మడి జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి శుభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్స్ స్త్రీ పురుషుల కబడ్డీ జిల్లా జట్లను ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



హాజరైన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు గోవిందు కబడ్డీ క్రీడా సంఘం కోశాధికారి సురేష్, సంయుక్త కార్యదర్శి అమర్,మురళి,శీలన్న, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు తర్వాత ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఎల్లప్పుడూ నిత్య సాధనలో క్రమశిక్షణతో మెలగాలని ఆయన తెలిపారు. కబడ్డీ క్రీడ ఆడడం వల్ల ధైర్యసహసాలు మానసిక దృఢత్వం క్రమశిక్షణ మెరుగుపడుతుందని తెలిపారు.అలాగే కబడ్డీ జిల్లా కార్యదర్శి శుభాకర్ మాట్లాడుతూ ఈనెల 25 26 27వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మురళి కృష్ణ , చిన్న సుంకన్న, నాగన్న నాగరాజు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ చేసిన ఏడు వాహనదారులను కోర్టు పరిధిలో హాజర పరుస్తాము : ట్రాఫిక్ సి ఐ

కర్నూలు ప్రతినిధి జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్) ఎస్పీ జి బిందు మాధవ్ ఐపిఎస్ గారి ఉత్తర్వుల మేరకు కర్నూలు ట్రాఫిక్ సీఐ S. మన్సరుద్దీన్ గారి ఆధ్వర్యంలో ఈరోజు అనగా 18.01.2025 వ తేదీన, మద్యం మత్తులో వాహనములు నడిపి ఎలాంటి యాక్సిడెంట్స్ జరగకుండా ఉండటానికై ముందు జాగ్రత్త చర్యగా " సుంకేసుల రోడ్డు సంజీవని హాస్పిటల్ " దగ్గర A. వెంకటేశ్వర్లు SI , హుస్సేన్ RSI ,



ట్రాఫిక్ సిబ్బంది, డ్రంకన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఇందులో 1). టూ వీలర్స్-06(2). ఆటోస్ 01 మొత్తం= 07డ్రంకన్ డ్రైవ్ చేసిన వాహనదారులను స్వాధీనంలోకి తీసుకొని వీరందరికీ కోర్టులో హాజరు పరుస్తామని కర్నూలు ట్రాఫిక్ సీఐ S. మన్సరుద్దీన్ తెలిపారు.

## మద్దూరు గ్రామ మద్దెల భాస్కర్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సర్పంచ్.అక్తరున్నిసా, ఎంపిటిసి-బషీర్ అహ్మద్.

**పాములపాడు జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామంలో కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ యువ సైన్యం మద్దెల.వినోద్ కుమార్ తండ్రి మద్దెల.భాస్కర్(57) అనారోగ్యంతో మరణించడంతో గ్రామ సర్పంచ్ అక్తరున్నిసా, ఎంపీటీసీ- బషీర్ అహ్మద్, ఉపసర్పంచ్ ఆర్.శ్రీనివాసులు గౌడు, నాయకులు జిక్రియా, ఆర్. ఎల్ల గౌడ్, ఏ.రాయుడు, తదితరులు ఆయన పార్తివదేహానికి పూలమాలలు



వేసి, నివాళులు అర్పించారు. అనంతరం అందరూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ , ఆయన కుటుంబాన్ని ఓదార్చరు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## యాగంటి ఉమామహేశ్వర స్వామి దీక్ష స్వీకరించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి .





**పాణ్యం,జూ రిపబ్లిక్ న్యూస్.** నంద్యాల జిల్లాలోని, బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో యాగంటి ఉమామహేశ్వర స్వామి దీక్షను స్వీకరించిన మన ప్రియతమ నాయకులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.కార్యక్రమంలో భాగంగా ఆదివారం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారని పాణ్యం వైస్సార్సీపీ మండలం నాయకుడు కరుణాకర్ రెడ్డి తెలిపారు.

# 5 కాలనీల నివాస భవనాలపై మంజూరైన అవసరంలేని 60 అడుగుల రోడ్డు రద్దు చేయాలి

## 60 అడుగుల రోడ్డు ఎవరి కోసం? అవసరం లేని రోడ్డును ప్రతిపాదించిన అధికారులు వివరణ ఇవ్వాలి

కర్నూలు ప్రతినిధి జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్) నగరపాలక సంస్థ పరిధిలో 5 కాలనీల నివాస భవనాల మీదుగా మంజూరు చేసన 60 అడుగుల రోడ్డును వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిరసనలో పాల్గొన్న ముఖ్య అతిథి పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ జనసంచారం తక్కువగా ఉన్న నివాస భవనాలపై రహస్యంగా ప్రజలకు తెలపకుండా అవసరంలేని 60 అడుగుల రోడ్డు ఎవరి కోసం మంజూరు చేశారని ప్రశ్నించారు. ఉన్న రోడ్లను కాపాడడం చేతగాని అధికారులు అవసరం లేని నివాస ప్రాంతాల్లో 60 అడుగుల రోడ్లు ఎవరికోసం ప్రతిపాదించారో అధికారులు బహిరంగంగా ప్రకటించాలని కోరారు. కూటమి ప్రభుత్వం స్పందించి అవసరంలేని 60 అడుగుల రోడ్డును రద్దు చేయాలని కోరారు. స్థానిక కాలనీల ప్రతినిధులు ఎం వరప్రసాద్, జి పుల్లారెడ్డి, కే నాగేశ్వరరావు, ఎన్ రమణయ్యమాట్లాడుతూ





ప్రేమనగర్, లక్ష్మణ సింగ్ కాలనీ, పోస్టల్ కాలనీ,కోట్ల విజయభాస్కర్ రెడ్డి నగర్ బాలాజీ నగర్ మీదుగా జాతీయ రహదారి వరకు 20 నుండి 40 అడుగులు రోడ్లు మాత్రమే ఉన్న మా కాలనీలపై ఎలా 60 అడుగుల రోడ్డు మంజూరు చేస్తారని ప్రశ్నించారు. 30,40 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇండ్లపై మా అనుమతి లేకుండా 60 అడుగుల రోడ్డును మంజూరు చేసిన విషయం తెలిసినప్పటినుండి వందలాది భవన యజమానులకు నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతులు బ్యాంకు లోన్లు కూడా ఇవ్వడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ పర్యటనలో పలు కాలనీల ప్రతినిధులు రాజేశ్వర్ రెడ్డి, రామచంద్రయ్య, మాణిక్య రెడ్డి, మహమ్మద్ యునిస్, వెంకట్ రెడ్డి, న్యాయవాది రవికుమార్, కన్వర్ భాష, నయూమ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి: సిపిఐ

కర్నూలు ప్రతినిధి జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్) ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రికి ఆంధ్రప్రదేశ్ పర్యటించే అర్హత లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య విమర్శించారు
అమిత్ షా ఆంధ్ర రాష్ట్ర పర్యటన నిరసిస్తూ గో బ్యాక్ అమిత్ షా నినాదంతో సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఐ కర్నూల్ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దాని అనుబంధమైన బిజెపి పార్టీలు మొదటినుండి భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూ భారత రాజ్యాంగ స్థానంలో వారి చీకటి అజెండా అయిన మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని ఉద్దేశంతో పార్లమెంట్ సాక్షిగా ఉద్దేశపూర్వకంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అని అమిత్ షా వాక్యాల పై దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు దేశ ప్రజలు తీవ్ర ఆందోళన చేస్తా ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ స్పందించక పోగా అమిత్ షా కి సపోర్ట్ గా వ్యవహరించడం తగదన్నారు కేంద్ర హోం శాఖ మంత్రి







అమిత్ షా దేశ ప్రజలకి బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతనే రాష్ట్రంలో పర్యటించాలని, రాష్ట్రంలో అధికార పార్టీ , ప్రతిపక్ష పార్టీలు అమిత్ షాకు సాగిల పడడం మానేసి అంబేద్కర్ అవమానించిన అమిత్ షా చేత క్షమాపణ చెప్పించే విధంగా వారి వ్యవహార శైలి ఉండాలని ఆయన డిమాండ్ చేశారు .
ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం , మాట్లాడుతూ అమిత్ షా పార్లమెంట్లో పదేపదే అంబేద్కర్ పేరు ఎందుకు జపిస్తారు దేవుని పేరు జపిస్తే పుణ్యం వస్తదని చెప్పడం ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ ను అవమానించడమే అని ఈ దేశ ప్రజలు దేవుని చూడలేదని ఈ దేశంలో ఉన్న 140 కోట్ల మంది ప్రజలకి ముఖ్యంగా మహిళల, మైనార్టీలకి, దళితులకు, బీసీలకి , దేశ ప్రజలందరికీ దేవుడు బాబాసాబ్ అంబేద్కర్ అని వారు కొనియాడారు అమిత్ షా ఆచరించే మనధర్మ శాస్త్రం మహిళలకి దళితులకి విద్యను దూరం చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యను అందరికీ అందించి సమాన హక్కులు కల్పించడమే కాకుండా రాజ్యాధికారం చేపట్టడానికి అందరు అర్హులేని రాజ్యాంగం ద్వారా హక్కు కల్పించిన దేవుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు కొనియాడారు రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు బాబా సాబ్ అంబేద్కర్ కి జయంతి వర్ధంతిలు ఘనంగా నిర్వహించడానికి ఆయన సిద్ధాంతాల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఆయనను అవమానపరిచిన అంబేద్కర్ అవమానించిన అంబేద్కర్ అవమానపరిచిన అమిత్ షా కు ఎందుకు స్వాగతం పలుకుతారని వారు ప్రశ్నించారు, గత పది సంవత్సరాలుగా అమిత్షా రాష్ట్రానికి చేస్తున్న మేలు ఏమిటో ఒకసారి రాష్ట్రంలో అధికారమ పార్టీలు ఆలోచించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు బిసన్న , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కుమారు సిపిఐ నగర నాయకులు రాముడు,రవి, రామంజి గౌడు బాబయ్య, కృష్ణ, శేషు, మల్లికార్జున, వీరయ్య, రబియా, మంజుల, లక్ష్మి, బీమా తదితరులు పాల్గొన్నారు.

## లేబరు కోడ్స్ రద్దు చేయాలి, 5 5 రోజులుగా నిరవధిక దీక్ష లు చేస్తున్న
# దల్లేవాల్చే దీక్ష లను ఉపసంహరింప చే యించాలి.

**కర్నూలు ప్రతినిధి జనవరి 19(రిపబ్లిక్ న్యూస్):** కార్మిక కర్షక ఐక్యత దినం సందర్భంగా సిఐటియు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగింది.కార్యక్రమం లో పాల్గొన్న సి.ఐ.టి.యు. జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధా క్రిష్ణ,రైతు సంఘం జిల్లా కార్యద ర్శి రామకృష్ణ వ్యవసాయ కా ర్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ సి.ఐ.టి.యు.న్యూ సిటీ కార్యదర్శి సి.హెచ్. సాయి బాబా మాట్లాడుతూ మైత్రి బలపడవలసిన అవసరం ఉంది. ఎందుకంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏ వర్గం ప్రజానీకాన్ని వదలడం లేదు. రాజకువర్గం శతాబ్ద సంవత్స రాల క్రితం పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు కోడ్ లుగా మార్చి




కార్మిక వర్గాన్ని కట్టుబానిసలు మార్చుడానికి పూనుకున్నా రు.గతంలో మోడి ప్రభుత్వ మె డలు వంచి సాధించుకున్న తుంగలోకి తొక్కడం,ఆ రో జు చెప్పిన రైతు పండించిన పంటకు మద్దతు ధర కోసం చ ట్టం చేయకపోవడంతో వాటిని చేయాలని రైతాంగం ఆందోళన చేస్తూ మరొకపక్క దల్లేవాలా అనే రైతు 55 రోజులుగా నిరవ ధిక నిరాహార దీక్షలు చేస్తున్నా, ఆయన ఆరోగ్యం క్షీణిస్తుంది. మా సమస్యలు పరిష్కరించం డని మరో 111మంది మూడు రోజులుగా నిరవధిక దీక్షలు కూర్చున్నారు.అయిన పాలకు లకు చీమ కుట్టిన బాదలేదు. మోడి ప్రజావ్యతిరేక విధానాల పై కార్మిక,కర్షకులు ఇతర ప్రజా తంత్ర లౌకిక శక్తులను మిలిటెం ట్ ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా వుండాలన్నారు.ఈ కార్యక్రమంలోసి.ఐ.టీ.యు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ సి.ఐ. టి.యు జిల్లా నాయకులు నాగేశ్వర రావు, కె.ప్రభాకర్, సిఐటియు నగర నాయకులు కే సుధాకరప్ప %+%.ఏసు, మెడికల్ రిప్రజెంట్ యూని యన్ కోటేశ్వర రావు.ఆటో యూని యన్ నాయకులు.మహమూ ద్, హుస్సేన్ వలి, షంషేర్, సి. ఐ.టి.యు నాయకులు చల పతి మరియు ఆటో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 23న
# ఆయుష్ యోగా కేంద్రంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నంద్యాల జనవరి 19( రిపబ్లిక్ న్యూస్) :
76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పార్క్ ఆవరణలో గల ఆయుష్ యోగ సెంటర్ నందు రెడ్ క్రాస్ సొసైటీ, ఆయుష్ యోగ సేవ సమితి సభ్యుల సంయుక్త సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ మరియు యోగా గురువు కండే ఆనంద్ గురూజీ గారు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు రక్తం అవసరమైనప్పుడు ఎంత కోటీశ్వరుడైన సాటి మనిషి రక్తం ఇవ్వని ఎడల అతని ప్రాణాలకే ముప్పు వస్తుంది, ఎందుకంటే ఎంత డబ్బు వెచ్చించిన రక్తం అనేది దుకాణంలో దొరికే వస్తువు కాదు ఒక చెట్టు నుంచో పుట్టనుంచో వచ్చేది అంతకన్నా కాదు, సాటి మనిషి రక్తదానం చేస్తేనే ఆపదలో ఉన్న ఆ మనిషి బ్రతకగలడు, అందుకే అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అనేవాళ్ళు అప్పట్లో, ఇప్పుడు అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అంటున్నారు. ఎందుకంటే తల్లి జన్మనిస్తుంది రక్తదాత పునర్జన్మను ఇస్తాడు,అటువంటి రక్తదాన శిబిరంలో కులమతాలకు, వర్ణబేదాలకు అతీతంగా స్త్రీ పురుషులందరూ అత్యధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేయవలసిందిగా కోరడమైనది.
గణతంత్ర దినోత్సవం సందర్భంగా రక్తదానం చేస్తున్న వారికి జీవి మాల్ వారు 10 శాతం డిస్కౌంట్ కూపను, హోటల్ పల్లాస్ వారు భోజనం కూపన్స్, ఫ్రెండ్స్ ఫర్ సేవ వారు టీ షర్టు మొమెంటు, రెడ్ క్రాస్ సొసైటీ వారు సర్టిఫికేట్ ఇలా అనేక సంస్థలు రక్తదాతను సముచితంగా గౌరవిస్తూ సహకారం అందించుటకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న అనేక సంస్థలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్న అన్ని తాలూకా లలో వున్న ప్రతి పట్టణ, గ్రామాలలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు సభ్యులు



కూడా తమ తమ సంస్థల పేర్ల మీద బ్యానర్ ఏర్పాటు చేసు కొనవచ్చునన్నారు.కావున పట్టణ ప్రజలు స్వచ్ఛంద సంస్థలు అందరూ కూడా హాజరై రక్తదానం చేసి శిబిరాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయసున్న ఎవరైనా రక్తదానం చేయవచ్చునని కావున భారీ సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని, రెడ్ క్రాస్ ద్వారా సేకరించిన రక్తాన్ని దాదాపు 50 శాతం మేర తలస్మియా చిన్నారులకు ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రాలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేసే పలు సేవా కార్యక్రమాలు కూడా నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, **23న జరిగే రక్తదాన శిబిరంలో రక్తదానం చేయాల్సిన వారు క్రింది నంబర్లు సంప్రదించగలరని వారు కోరారు 99899836738977750583**

# మాలలు ఎందుకు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అంటే

## :-కలబండి.అంకన్న(మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు)

పాములపాడు జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్):- మండల కేంద్రమైన పాములపాడులో మాలలు ఎందుకు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారంటే అని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, నందికొట్కూరు నియోజవర్గ నాయకులు ఎం.జాన్ బాబు లు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-కె.అంకన్న మాట్లాడుతూ రాజ్యాంగ స్పూర్తికి, ప్రాతినిధ్య అసలు ఉద్దేశానికి మరియు ఉమ్మడి కేంద్ర జాబితా యొక్క ఆలోచనలకు వర్గీకరణ అన్నది వ్యతిరేకం అన్నారు. కావున, వర్గీకరణను మాలలు వ్యతికిస్తున్నారు. వర్గీకరణ అన్నది అశాస్త్రీయం, అహేతుకం మరియు అసంబద్ధం. బలమైన "లక్ష్యాలు" సాధించేందుకు వర్గీకరణ అన్నది అడ్డుగోడలాంటిది, గొడ్డలిపెట్టులాంటిదన్నారు.

ముందు రాజ్యాంగ అసలు ఉద్దేశాలు, లక్ష్యాలు, ధ్యేయాలు మరియు ఆశయాలు నెరవేర్చుకున్న తరువాత.. అప్పటికీ అంతరాలు, అసమానతలు, వెనుకుబాటుతనం, తగినంత ప్రాతినిధ్యంలేకుంటే.. అప్పుడు ""కొసరు""" ఉద్దేశాల, లక్ష్యాల గురించి ఆలోచించాలి. అంతేతప్పా, ""అసలు""" ఉద్దేశాలను మరుగుపరిచి, పక్కనబెట్టి కొసరు ఉద్దేశాల జోలికివెళ్ళడం అంటే అజ్ఞానం, అవివేకం మరియు మూర?త్వమే అవుతుందన్నారు.

ఎస్సీ సమూహాలకు అన్యాయం ఏరూపంలో జరిగిందని, ఎందుకు జరిగిందని, ఎప్పుడు జరిగిందని, ఎక్కడ జరిగిందని మరియు ఎలా జరిగిందని? అన్న విషయాలను లోతుగా చర్చించి, తెలుసుకొని.. వెనుకబాటుతనానికి కారణాలు, కారకులు ఎవరు? తగినంత ప్రాతినిధ్య ఫలాలు ఎందుకు అందుకోలేక, పొందలేకపోతున్నారు? నిజానికి వర్గీకరణ శాశ్వత పరిష్కారం చూపుతుందా? లేక? ఒక చిన్న సమస్యను పరిష్కరించబోయి.. ఒక పెద్ద సమస్యను సృష్టించుకోవడం అవుతుందా? ఇదే వర్గీకరణ పరిష్కారం అనుకుంటే.. దేశంలో మెజారిటీ రాష్ట్రాలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి? ఇత్యాది మౌలికమైన ప్రశ్నలు మనముందరవున్నాయని తెలియజేయక తప్పదన్నారు. సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని 7 గురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం మెజారిటీ తీర్పుప్రకారం, మాలలకే కాకుండా, మాదిగలకు, దేశంలోని 1263 కులాలకు కూడా నష్టదాయకమే. మాదిగలు వాంచించిన, కాంక్షించిన మరియు కోరుకున్న ప్రకారం ఈ తీర్పుతో నెరవేరదు మరియు జరగదన్నారు. మాదిగలు కోరుకుంటున్నది, మాలలతో 26 కులాలతో కూడిన సమూహంతో సంబంధం లేకుండా.. మమ్ములను మాత్రమే 18 కులాలతో కూడిన సమూహంతో ప్రత్యేక గ్రూపుగా, తరగతిగా చేయమని, ఉంచమని మరియు పెట్టమని కోరుతున్నారన్నారు. ఈ తీర్పు ప్రకారం అలా కుదరదన్న సంగతి తెలుసుకుంటే మంచిది. ఎవరైతే నిజంగా ""వెనుకబాటుకు గురైనారో, అన్యాయం జరిగిందో మరియు తగినంత ప్రాతినిధ్యం""లేదో.. వారిని నిర్దిష్ట వాస్తవిక గణాంకాలు, లెక్కలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని జనగణనశాఖ నివేదికల ఆధారంగా రాష్ట్రాలు ముందుకుపోవచ్చు అని, తన అభిప్రాయాన్ని తప్పనిసరి కాని, అదేశాల రూపంలో ఇచ్చిందన్నారు. ఇందులో మరో ప్రమాదకర అభిప్రాయాన్ని కూడా క్రిమిలేయర్ రూపంలో 4 గురు మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని వెల్లడించడం జరిగిందన్నారు. ఇప్పుడు చెప్పండి ఈ తీర్పు మాదిగలకు న్యాయం చేకూరుస్తుందని ఇప్పటికీ చెప్పగలరా, నమ్ముతున్నారా? నిజంగా మాదిగ సోదరులకు గానీ, ఉత్తరాదిలో ఇక్కడి మాల సమాంతర కులాలకు గానీ అన్యాయం జరిగిందని వాస్తవిక లెక్కలు సంబంధిత శాఖలు బయటపెట్టిన తరువాత ఉషా మెహ్రా కమిషన్ ""కంక్లూజన్/ముగింపు""" అభిప్రాయంలో పేర్కొన్న ప్రకారం ఆర్టికల్ -341కు క్లాజ్ 3ని చేర్చుకుని పార్లమెంటులో ఆర్టికల్ - 368 ప్రకారం రాజ్యాంగ సవరణ ద్వారా ముందుకెళ్ళచ్చు అన్నది. దానిని అమలు చేయమని అడగడం సరైనదికాదని అన్నారు.

అంతేతప్పా వేరే మార్గమేలేదని నా జాతి ముద్దుబిడ్డలకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నా. రండి అర్థంపర్థంలేని, అశాస్త్రీయ, అహేతుక మరియు అసంబద్ధ రాజ్యాంగ స్పూర్తికి, ప్రాతినిధ్య అసలు ఉద్దేశానికి మరియు ఉమ్మడి కేంద్ర జాబితా యొక్క మహత్తరమైన, మహెూన్నతమైన ఆలోచనలు సహా గుర్తింపు, గౌరవం విలువ, ప్రాధాన్యత మరియు ప్రాముఖ్యతకు వ్యతిరేకమైనవి అని అన్నారు. అంతేకాకుండా బలమైన "రాజ్యాంగ మరియు రాజ్యాధికార" లక్ష్యాలకు, కాంక్ష మరియు వాంఛకు వ్యతిరేకమైన, అడ్డుగోడలాంటి, గొడ్డలిపెట్టులాంటి వర్గీకరణను నిర్ద్వందంగా, మూకుమ్మడిగా వ్యతిరేకిద్దాం, అడ్డుకుందాం అని అన్నారు. మేధావుల ముసుగులో ఇరు సమూహాలను రెచ్చగొట్టి, తమ పబ్బం గడుపుకొనచూస్తున్న స్వయం ప్రకటిత, కుహనా మేధావులకు సైతం తగినబుద్ధి చెపుదాం అని, ఒకే సజాతి సమూహాలుగా వెలుగొందుదాం అని అన్నారు. అంతేకాకుండా, భారత జాతి ముద్దుబిడ్డలంగా అందరితో కలిసి ఒక ముద్దగా, పిడికిలిగా శాశ్వతంగా, నిత్యనూతనంగా నిలుద్దాం మరియు వర్థిల్లుదాం అని పిలుపునిచ్చారు.

ఎస్సీ మాల,మాదిగ సోదరులందరికీ నూతన ప్రజాస్వామిక విప్లవ జైభీములు మరియు బుద్ధవందనాలు తెలియజేస్తూన్నాము అన్నారు.



# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను నేటితరం చిన్నారులకు నేర్పించాలి

**కర్నూలు ప్రతినిధి జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్)** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేటితరం చిన్నారులకు నేర్పించాల్సిన ఆవశ్యకత ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఆదివారం నగరంలోని రాంబొట్ల దేవాలయం వద్ద వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ, గురువాసవి శేషగిరిశెట్టి ఆధ్వర్యంలో 108మంది కన్యకలతో కలశ యాత్ర నిర్వహించారు. ఈ కలశయాత్రలో టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27ఏళ్లుగా వాసవి మాత దీక్షమాలను ధరిస్తూ అమ్మవారి కృపకు పాత్రులు అవుతారన్నారు. అనంతరం కలశ యాత్ర రాంబొట్ల దేవాలయం నుంచి ప్రారంభమై పూలబజారులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్దకు చేరుకుంది. అనంతరం ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకాలతో కలశ జలాలతో అభిషేకించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ప్రత్యేక దీపాలంకరణ, మంగళహారతి నిర్వహించారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి






**నంద్యాల క్రైం, జనవరి క్రైం, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని, పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# దళితుల ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిహెచ్పిఎస్ డిమాండ్.

**కర్నూలు ప్రతినిధి జనవరి 19 రిపబ్లిక్ న్యూస్:** కర్నూల్ రూరల్ మండలం పూడూరు గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ మాట్లాడుతూ కేరళ రాష్ట్ర తరహాలో ఆంధ్రప్రదేశ్లో కూడా ఇల్లు కట్టుకోవడానికి ప్రతి దళితునికి కూడా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం




ఇస్తున్నటువంటి ఎన్ఎస్ఎఫ్ డిసీస్ కూడా పూర్తిగా ఎత్తివేయడమే కాకుండా వాటికి సంబంధించిన నిధులు కూడా ఏమాత్రం కేటాయించలేదని ఈ సందర్భంగా వారు అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఇంతవరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు సంబంధించి ఎలాంటి నిధులు కేటాయించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోనేరు రంగారావు భూ సిఫారసులను కూడా అమలు చేయడం లేదని. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన జీవోలు ఎన్ని వచ్చినా గాని వారికి ఆర్థికంగా న్యాయం ఎలాంటి న్యాయం జరగడం లేదని వారన్నారు. అట్లాగే ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను కూడా మంజూరు చేయడం లేదని కూడా ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి. దళితులకు ఆర్థికపరంగా న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు.రామచంద్రుడు జిల్లా నాయకులు దప్పు మాణిక్యం అశోక్ పాల్గొన్నారు. అనంతరం పూడూరు గ్రామ శాఖ నూతన శాఖ ని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా శివ రాముడు. మల్లికార్జున. కమిటీ సభ్యులుగా మధు. అశోక్. అనిల్. రాజు తదితరులు ఎన్నుకోవడం జరిగింది..

# దివ్యాంగుల దీర్ఘకాలిక జబ్బులకు మందుల పంపిణీ

**దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు సహకరిస్తాం: వైద్యులు భార్గవర్ధన్ రెడ్డి, తారకేశ్వర రెడ్డి, పెసల అశోక్, పాండురంగారావు.**

**దివ్యాంగుల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం :డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల డిసెంబర్ 19( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో,సంఘం కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఇరవై మంది దివ్యాంగులకు నెలవారి అవసరమైన 15 వేల రూపాయల విలువచేసే మందులను నంద్యాల ఐఎంఏ వైద్యుల సహకారంతో పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు భార్గవర్ధన రెడ్డి, తారకేశ్వర రెడ్డి, పెసల అశోక్, పాండురంగారావు అతిథులుగా పాల్గొని దివ్యాంగులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు దీర్ఘకాలిక జబ్బులకు ప్రతినెల అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. వైద్యులు మాట్లాడుతూ దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు తమ సహకారం కొనసాగిస్తామన్నారు.



వైద్యులను సత్కరించిన నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం

కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం శాలువా, జ్ఞాపికల తో సత్కరించి అభినందించింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యక్రమాల సమన్వయకర్త ఎం.పీ.వి.రమణయ్య, కార్యాలయ కార్యదర్శి మధు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాయలసీమ విముక్తి ఉద్యమానికి ఆజ్యం పోయద్దు..

**రాయలసీమ వనరుల వినియోగానికి సహకరించండి -ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**

నంద్యాల జనవరి 19 (రిపబ్లిక్ న్యూస్) : పోలవరం ప్రాజెక్టు, అమరావతి, విశాఖ ఉక్కు లకు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులను మరియు విశాఖ రైల్వే జోన్ ను సాధించడంలో క్రియాశీలకంగా వ్యవహరించి సఫలీకృతులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదే చిత్తశుద్ధితో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి రావలసిన నిధులను, ప్రాజెక్టులను సాధించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఆదివారం నంద్యాల పట్టణంలో వివేకానంద ఆడిటోరియంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో " తుంగభద్ర, కృష్ణా జలాల సంరక్షణ – అభివృద్ధి అంశంపై ప్రతినిధుల సమావేశం జరిగింది. సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడారు.ప్రతి ఏటా కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి కొన్ని వందల టియంసిల నీళ్ళు శ్రీశైలం దాటి దిగువకు పోతున్నాయని ముఖ్యమంత్రి గారే స్వయంగా ప్రకటించారనీ, ఇదే సందర్భంలో కృష్ణా నది ఎండిపోయిందనీ, నదిలో నీళ్ళు లేవని చెబుతూ గోదావరి నుంచి బనకచర్లకు నీటిని మళ్ళిస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ఆయన ఎద్దేవా చేసారు.హక్కుగా వున్న నీటిని రాయలసీమ ఏనాడు పూర్తిగా వాడుకోలేదనీ అందుకు కారణం దశాబ్దాల కింద మొదలు పెట్టిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాకపోవడం, ప్రాజెక్టుల కింద వున్న ప్రధాన కాలువల అసంపూర్ణ నిర్మాణాలు, పంట కాలువల మరమ్మత్తులు నోచుకోకపోవడమేనని ఆయన విమర్శించారు. తుంగభద్ర, కృష్ణా జలాల సద్వినియోగానికి కార్యాచరణ చేపట్టకుండా, పోలవరం ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అని, గోదావరి నుండి బనకచర్ల కు నీళ్ళు తెచ్చి ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందిస్తామని చెప్పడం రాయలసీమ ప్రజలను మభ్యపరచడమేనని స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వెనుకబడిన జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ సాధించకుండా, కడప ఉక్కు, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం, రాష్ట్ర విభజన చట్టంలోని జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాలను రాయలసీమలో ఏర్పాటు చెయ్యకుండా, రాయలసీమలో ఉన్న విద్యుత్తు నియంత్రణ కార్యాలయం, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు తదితర కార్యాలయాలను అమరావతికి తరలించాలనే ప్రయత్నం రాయలసీమ ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని విమర్శించారు.ఇప్పటికైనా పాలకులు రాయలసీమ సమగ్రాభివృద్ధికై చేపట్టవలసిన కార్యాచరణను ప్రకటించాలనీ, ప్రజల హృదయ స్పందన అయిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల నిర్మాణాలను తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమలోని వనరుల వినియోగానికి కార్యాచరణ చేపట్టకపోతే ప్రజలలో అంతర్లీనంగా వున్న "రాయలసీమ విముక్తి ఉద్యమానికి" పాలకులే ఆజ్యం పోసిన వారవుతారని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో సామాజిక రాయలసీమ పార్టీ నాయకులు డాక్టర్ నాగన్న, కెడిసిసి డైరెక్టర్ బెక్కం రామసుబ్బారెడ్డి, మహమ్మద్ పర్వేజ్, ఏరువ రామచంద్రారెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, మాజీ సర్పంచులు రామగోపాల్ రెడ్డి, వుశేని, జూపల్లె గోపాల్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, రవికుమార్,పట్నం రాముడు, గాయకుడు గౌడ్, జనార్ధన్ రెడ్డి, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ నాయకులు ఆకుమల్ల రహీం, లాయర్ కృష్ణారెడ్డి మరియు వివిధ మండలాల నుంచి రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న బొజ్జ దశరథ రామిరెడ్డి

# సమాజాన్ని చైతన్యపరిచిన యోగివేమన గొప్ప దార్శనికులు, సంఘ సంస్కర్త

## - జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు ప్రతినిధి జనవరి 19( రిపబ్లిక్ న్యూస్)::- తెలుగు సమాజాన్ని చైతన్య పరిచిన యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికులని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.. ఆదివారం యోగివేమన జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో, అత్యంత సులభంగా తేలికైన పదజాలంతో రచించిన వేమన పద్యాలు అన్ని తరాల ప్రజలు అంగీకరించడం ఆయన రచనల గొప్పతనం అన్నారు. యోగివేమన ప్రజాకవి అని, పామరులు , పండితులను అలరించిన ఆయన కవిత్వం ఎంతో గొప్పదన్నారు. సమాజంలో ఉన్న దురాచారాలపై ఆనాడే తన పద్యాలతో సమాజంలో చైతన్యం రగిలించారన్నారు..వారి రచనల్లో మానవత్వంతో కూడా మిళితమై ఉందని, అలాంటి గొప్ప కవి గురించి స్మరించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ఆయన పద్యాలతో జీవిత సత్యాలను ప్రజలకు తెలియజేశారని, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. సమాజ పరిస్థితులకు అద్దం పట్టేలా వేమన పద్య రచనలు సాగాయని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోడానికి వేమన పద్యాలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు..



కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి చిరంజీవి, ఇంచార్జ్ సిపిఓ భారతి, ఇంచార్జ్ సెట్కూరు సీఈవో దీప్తి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..